సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, జనవరి 7 : జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరైన రూ. 4.96 లక్షల విలువ గల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని బాగారెడ్డి పల్లికి చెందిన మల్లేశంకు రూ.16,500, సబితకు రూ.48 వేలు, రంజోల్‌కు చెందిన శ్రీనివాస్‌కు రూ. 29.500, బాబుకు రూ.60 వేలు, ముసానగర్‌కు చెందిన సుభియకు రూ. 60వేలు, రాచన్నపేట్‌కు చెందిన రాధికకు రూ.36 వేలు, సుశీలమ్మకు రూ.26 వేలు, ఝరా సంగం మండలంలోని ఎల్గోయికి చెందిన ముజామ్మిల్‌కు రూ. 43,500, పోట్‌పల్లికి చెందిన సత్యమ్మకు రూ.16వేలు, మల్లేశ్‌కు 29 వేలు చిలేమామిడికి చెందిన హరికకు రూ. 33వేలు, నరేశ్‌కు రూ. 45వేలు, కాక్కరవాడకు చెందిన నాగమ్మకు రూ.21వేలు, గినియర్‌పల్లికి చెందిన హన్మంతుకు రూ.33 వేలు, సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందన్నారు. కార్యక్రమంలో ఝరాసంగం మండలాధ్యక్షుడు వెంకటేశం, మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్, యాకుబ్, అబ్దుల్లా, మూర్తుజా, శివప్ప, ప్రభు, నరేశ్‌రెడ్డి, నర్సింహులు, జగదీశ్, గోపాల్, కృష్ణ, రాములు, బాబామియా తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, జనవరి 7 : మరిగమ్మ మోతీమాతా ఉత్సవాలను పురస్కరించుకొని ఈ 13వ తేదీ నుంచి రెండు రోజుల పాటు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలను తీసుకోవాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పేర్కొన్నారు. మంగళవారం మొగుడంపల్లి మండలంలోని ఉప్పర్‌పల్లి తండాలో కొలువుదీరిన మోతీమాతా ఆలయాన్ని సందర్శించి ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు తాగునీరు, పారిశుధ్య నిర్వహణ కార్మికులు, విద్యుత్ దీపాలు, వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సంజీవ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కేషుసింగ్‌రాథోడ్, గౌరవ అధ్యక్షుడు కిషన్‌పవార్, అసోసియేట్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, గోపాల్, నారాయణ, జాదవ్, తదితరులు ఉన్నారు.

తెల్లాపూర్ జడ్పీహెచ్ఎస్‌కు ఎక్సలెన్స్ అవార్డు

ఉత్తమ ప్రభుత్వ పాఠశాల అవార్డును అందుకుంటున్న ప్రధానోపాధ్యాయుడు భాస్కర్

రామచంద్రాపురం, జనవరి 7 : తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉత్తమ ప్రభుత్వ పాఠశాల అవార్డు దక్కింది. హైబీజ్ టీవీ సంస్థ వారు ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థలను తనిఖీ చేయడంతో పాటు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. ప్రతి జిల్లా నుంచి ఒక పాఠశాలను ఎంపిక చేశారు. హైబీజ్ టీవీ వారి పరిశీలనలో సంగారెడ్డి జిల్లా నుంచి ఉత్తమ పాఠశాలగా తెల్లాపూర్ జడ్పీహెచ్ఎస్ ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం హైటెక్ సిటీలోని హెచ్ఐసీసీలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. భాస్కర్‌కి ఉత్తమ ప్రభుత్వ పాఠశాల అవార్డు ను అందజేశారు. తోటి ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

టీపీటీఎఫ్ నూతన డైరీ ఆవిష్కరణ

నూతన డైరీని ఆవిష్కరిస్తున్న ఆవిష్కరిస్తున్న డీఆర్‌వో పద్మజారాణి

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 7 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆధ్వర్యంలో మంగవారం కలెక్టరేట్‌లో డీఆర్‌వో పద్మజా రాణి చేతుల మీదుగా డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్, అనుముల రాంచందర్‌లు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న పర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలని కోరారు. సర్వేలో పాల్గొన్న అందరికీ హాజరు ధ్రువ పత్రాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు సంజీవయ్య, భాస్కర్, నాసర్ పటేల్, విజయ్ భాస్కర్, మర్రి ప్రశాంతి, సుమలత, గణేష్, రావీందర్, నాగేశ్వర్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన సర్కార్

గుమ్మడిదల చౌరస్తాలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుమ్మడిదల, జనవరి 7 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గద్దెనెక్కిన తర్వాతా మాటమార్చిన కాంగ్రెస్‌సర్కారుకు వచ్చే స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డికి రాష్ట్ర రైతాంగం తగిన గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఇచ్చి తీరవలసిందే అని గుమ్మడిదల చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడి అధ్యక్షతన మండల నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. దీనికి ముందు రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన చేపట్టారు. అనంతరం గుమ్మడిదల చౌరస్తా నుంచి తహసీల్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ గా వెళ్లారు. తహసీల్దార్ గంగాభవానికి వినతిపత్రాన్ని అందజేశారు. మాజీఎమ్మెల్సీఎంపీపీ నక్క మంజుల వెంకటేశ్‌గౌడ్, మాజీసర్పంచ్‌లు చిమ్ముల నర్సింహారెడ్డి, ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, గడ్డం హన్మంత్‌రెడ్డి, వాసవిదామోదర్‌రెడ్డి, మమతావేణు, కంజర్ల శ్రీనివాస్, మురళీ, మండల ఉపాధ్యక్షుడు కొత్త పల్లి మల్లేశ్, సోషల్‌మీడియా అధ్యక్షుడు ఫయాజ్‌షరీఫ్, జిల్లా నాయకుడు మందభాస్కర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

హుస్సేన్‌నగర్‌లో తాగునీటి కటకట

ఎస్సీ కాలనీలోని సింగిల్ ఫేజ్ పంపు వద్ద తాగునీటి కోసం క్యూలో నిలబడిన గ్రామస్తులు

- పైప్‌లైన్ లీకేజీతో వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు
- పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు
- బిందేడు నీళ్ల కోసం సింగిల్ ఫేజ్ పంపు సెట్ల వద్దకు పరుగులు
- గ్రామంలో శాశ్వత తాగునీటి పరిష్కరానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

జహీరాబాద్, జనవరి 7 : ఊరు సమీపంలో నుంచే మంజీరా నది పరవళ్లు తొక్కుతూ పరుగులు పెడుతుంది. కానీ, తాగేందుకు బిందెడు నీళ్ల కోసం ప్రజలు తండ్లాట పడుతున్నారు. గ్రామానికి సరఫరా అయ్యే మిషన్ భగీరథ పథకం ద్వారా అయ్యే తాగునీరు పైప్‌లైన్ లీకేజీలతో వృథాగాపోతున్నది. పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదు. గ్రామంలో ఉన్న రెండు సింగిల్ ఫేజ్ పంపు సెట్ల వద్దకు బిందెడు నీళ్ల కోసం ప్రజలు పరుగులు పెట్టాల్సి పరిస్థితి నెలకొంది. ఇది ఎక్కడో కాదు.. కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోని సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో ఒకటి కాదు.. రెండు కాదు.. గత పదిహేను రోజులుగా తాగునీటి ప్రజలు అల్లాడుతున్నారు. గ్రామానికి సరఫరా అయ్యే మిషన్ భగీరథ పైప్‌లైన్ చీకూర్తి గ్రామ సమీపంలోని లీకేజీలు ఏర్పడడంతో వృథాగాపోతున్నాయి. దీంతో గ్రామానికి తాగునీటి సరఫరా కాకపోవడంతో సంబంధిత అధికారులు, గ్రామాధికారులకు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోతుందని ప్రజలు వాపోతున్నారు. మిషన్ భగీరథ కార్మికులు వేతనాల కోసం ధర్నా చేసిన నెల రోజుల పాటు ట్యాంకర్ ద్వారా గ్రామంలో తాగునీటిని సరఫరా చేశారు. మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించడంతో తాగునీటి సరఫరాను పునరుద్ధరించడంతో ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరాను నిలిపివేశారు. గ్రామానికి సరఫరా అయ్యే మిషన్ భగీరథ ఫైప్‌లైన్ లీకేజీతో నీటి సరఫరా కాకపోవడంతో తాగునీటి కోసం ఇబ్బందులకు గురికావాల్సిన వస్తుందన్నారు. గ్రామంలో మొత్తానికి రెండు సింగిల్ ఫేజ్ పంపు సెట్లు మాత్రమే దిక్కెయ్యాయి. మరో రెండు మంచి నీటి బావులున్నాయి. ద్విచక్రవాహనాలు, సైకిళ్లపై బిందెలను పెట్టుకుని నీటిని తెచ్చుకుంటున్నామన్నారు. సింగిల్‌ఫేజ్ పంపు సెట్ల నుంచి అరకొరగా వస్తున్న నీటి కోసం గంటల తరబడి నిలవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు. గ్రామంలోని గట్టుపై ఉన్న కొత్త కాలనీలో ఎలాంటి బోర్లు లేవు, కేవలం మిషన్ భగీరథ నీరు మాత్రమే సరఫరాపైనే అధారపడాల్సిన పరిస్థితి ఉన్నది. సమీపంలోని బోరుబావుల నుంచి నీటి బిందెలను మోసుకొని రావాడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నామన్నారు. తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కొందరూ సొంతంగా ఇండ్లలో బోర్లు వేసుకున్నారు. వారి వద్ద నుంచి ఇంటి పరిసరాల్లో ఉన్న వారు బిందెళ్లలో తాగునీటిని తీసుకెళ్లాల్సి పరిస్థితి నెలకొంది. కొత్తగా బోరు వేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు గ్రామంలో శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తాగునీటి ఇబ్బందులు తొలిగించాలి

గ్రామంలో నెలకొన్న తాగునీటి ఇబ్బందులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో ఉన్న రెండు సింగిల్ ఫేజ్ మోటర్లు, బావుల వద్దకు వెళ్లి బిందెడు తాగునీటి తెచ్చుకోవాల్సిన వస్తుంది. సర్పంచ్‌గా ఉన్న సమయంలో తన వ్యవసాయ పొలం వద్ద నుంచి ఫైప్‌లైన్ ద్వారా గ్రామంలో తాగునీటి సరఫరా చేశామని, ప్రత్యేక గ్రామ పాలనలో అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

-జ్ఞానేశ్వర్ పాటిల్, మాజీ సర్పంచ్, హుస్సేన్‌నగర్

ద్విచక్ర వాహనాలపై బిందెళ్లను పెట్టుకుని వస్తున్న గ్రామస్తులు

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత



హత్నూరలో కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, జనవరి 7 : ఆడపిల్లలకు అండగా నిలిచేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం హత్నూర మండలానికి మంజూరైన కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుచేసినట్లు గుర్తుచేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆ రుగ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూ ర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో లేబర్‌వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, ఎంపీడీవో శంకర్, డిప్యూటీ తహసీల్దార్ దావూద్, ఆర్ఐ శ్రీనివాస్‌తోపాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. మండలంలోని గోవిందరాజ్‌పల్లికి గ్రామానికి చెందిన పంబల్ల భాగ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. పార్టీ సభ్యత్వ నమోదు ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కును ఆమె భర్త కృష్ణకు అందజేశారు.

కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడలు ప్రారంభం

అందోల్, జనవరి 7 : జోగిపేట నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాలలో మంగళవారం క్లస్టర్ లెవల్ క్రీడాపోటీలను ప్రిన్సిపాల్ రమేశ్ క్రీడల ఇన్‌చార్జి పండరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో స్నేహాభావాన్ని పెంపొందిస్తాయన్నారు. మంగళవారం నిర్వహించిన పోటీల్లో పలువురు విద్యార్థులు కబడ్డీ, బ్యాడ్మింటన్‌లో ఉత్తమ ప్రతిభను చూపారన్నారు. ఈ పోటీలు మరో రెండు రోజులు కొనసాగుతాయని గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. సిబ్బంది ప్రియ, సరిత, రాణి, రేష్మాదేవి, అంజిబాబు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు చైర్‌పర్సన్ శంకుస్థాపన

జిన్నారం/బొల్లారం జనవరి 7 : మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు బాలాజీ నగర్‌లో సీసీ రోడ్డు పనులకు చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి వార్డ్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ నిధులు రూ. 30 లక్షలతో ప్రణాళికాబద్ధంగా వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఏఈ కిష్టయ్య, ఇంజినీరింగ్ సిబ్బంది ప్రశాంత్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

కల్హేర్, జనవరి 7 : కౌలు భూమి విషయంలో తగాదా పడి చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కల్హేర్ మండలం బీబీపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామానికి చెందిన కర్రె కురుమ గంగారాం(42) అదే గ్రామానికి చెందిన మరొకరి భూమి కౌలుకి తీసుకున్నాడు. పంటలు సాగుచేస్తు వస్తున్న క్రమంలో కౌలుకు ఇచ్చిన వ్యక్తితో గొడవ పడ్డారు. పొలం వద్దకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతిడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్, జనవరి 7 : కల్హేర్ మండలం పరిధిలోని ఖానపూర్ (కే) గ్రామానికి చెందిన చాకలి సాయిలు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. నాయకులు గోపాల్‌రెడ్డి, నర్ర బాలరాజు, ఉప్పరి మోహన్, వడ్ల బ్రహ్మం, హన్మంతు రెడ్డి తదితరులు ఉన్నారు.

గుమ్మడిదలలో..

బాధితుడికి ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల, జనవరి 7 : మండల కేంద్రానికి చెందిన మోతే నరసింహులు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదంలో గాయపడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మంగళవారం ట్రస్ట్ సభ్యులతో కలిసి బాధితుడుని పరామర్శించారు. అనంతరం అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ దవాఖాన ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ట్రస్టు సభ్యులు మొగులయ్య, సత్యనారాయణ, వెంకట్, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, జైపాల్ రెడ్డి, బాలరాజ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి స్థానిక నాయకులు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీచేస్తున్న సిబ్బంది

హత్నూర, జనవరి 7 : హత్నూర మండలం సికింద్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం కేసీజీఎఫ్ వాసవీ క్లబ్ బుద్ధ పూర్ణిమ ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. కేసీజీఎఫ్ అధ్యక్షుడు మాడ్యం చంద్రశేఖర్, కార్యదర్శి రఘుకుమార్, కోశాధికారి మురళీకృష్ణతో పాటు రమేశ్ గుప్తా, మధుసూదన్, సుధాకర్‌గుప్తా, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాలికలు శ్రద్ధగా చదువుకోవాలి

కోహీర్, జనవరి 7 : బాలికలను నిర్లక్ష్యం చేయొద్దని జిల్లా శిశు సంక్షేమ శాఖ, జిల్లా సాధికారత కేంద్రం అధికారులు విశాల, యాదగిరి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాలో వారు భేటీ బచావో..భేటీ పడావో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు కూడా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం ఎస్సై సతీశ్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు సృష్టించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

చైనా మాంజా అమ్మినా, వాడినా జైలుకే

రాయికోడ్/జహీరాబాద్ జనవరి 7 : సంక్రాంతి వేడుకల్లో పతంగులతో విద్యుత్ వైర్లకు పడి, మనుషులు, పక్షులకు ఇబ్బందులు కలుగుతున్నాయన్ని స్థానిక ఎస్సై నారాయణ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జహీరాబాద్ పట్టణ ఎస్సై కాశీనాథ్, న్యాల్‌కల్ ఎస్సై చల్లా రాజశేఖర్ హెచ్చరించారు. జహీరాబాద్ పట్టణంతో పాటు న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్, చాల్కి, ముంగి, గంగ్వార్ గ్రామాల్లో దుకాణాలను ఎస్సైలు తనిఖీలు చేశారు. పతంగులు ఎగరవేసేందుకు కాటన్ దారాలను మాత్రమే వాడాలని పేర్కొన్నారు. చైనా మాంజా అమ్మినా, నిల్వ చేసినా, రవాణా చేసినా ఐదేండ్ల జైలు శిక్ష రూ. లక్ష వరకు జరిమానా ఎదుర్కొవాల్సి ఉంటుందని హెచ్చరించారు. చైనాదారం అమ్మకం వివరాలు తెలిస్తే సమాచారం అందించాలన్నారు.

కోహీర్‌లో చైనా మాంజా సీజ్

కోహీర్, జనవరి 7 : నిషేధిత చైనా మాంజను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై సతీశ్ హెచ్చరించారు. మంగళవారం కోహీర్ పట్టణంలోని పలు దుకాణాలను తనిఖీ చేశారు. మూడు విధాలుగా తయారు చేసి విక్రయిస్తున్న చైనా మాంజాను సీజ్ చేశారు.

నిషేధిత మాంజా ..148 ప్యాకెట్లు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న సీఐ మహేశ్‌గౌడ్

సదాశివపేట, జనవరి 7 : అక్రమంగా అమ్ముతున్న ప్రభుత్వ నిషేధిత చైనా మాంజా148 ప్యా కెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మహేశ్‌గౌడ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని గాంధీచౌక్ వద్ద నిషేధిత చైనా మాంజ అమ్ముతున్న దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నిషేధిత మాంజా అమ్ముతున్న శివన్నగారి శ్రీను తండ్రి గాలప్ప చందాపూర్, నక్క ల నాగరాజు తండ్రి రాములు హట్కురి పేట, బంటు గోపాల్ తండ్రి అంజయ్య చాపలకేరికి చెందిన వారిపై కేసు నమోదు చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న మాంజా 148 ప్యాకెట్ల విలువ రూ. 7400 ఉంటుందని తెలిపారు. మాంజాను అమ్మితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చైనా మాంజా విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

జిన్నారం/బొల్లారం జనవరి 7: నిషేధించబడిన చైనా మాంజాను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను బొల్లారం పోలీసులు అరెస్టు చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. సీఐ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నిషేధించబడిన చైనా మాంజాను విక్రయిస్తున్నారన్న సమాచారంతో సిబ్బందితో పలు వ్యాపార సముదాయాల్లో తనిఖీలు నిర్వహించారు. కే లక్ష్మణ్, అరుణ్ కుమార్ అగర్వాల్, పూజా దేవీల షాపుల్లో నిషేధిత చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నారు. చైనా మాంజా అమ్మకాలు, కొనుగోలు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ప్రజలను చైతన్యం చేయాలి

వైద్యసిబ్బందికి అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి డాక్టర్ నవీన్‌కుమార్

కోహీర్, జనవరి 7 : కరోనా మాదిరిగా కొత్తగా నమోదు అవుతున్న హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తిపై ప్రజలను చైతన్యం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ నవీన్ కుమార్ ఆదేశించారు. మంగళవారం దిగ్వాల్ గ్రామంలోని ప్రాథమిక కేంద్రం ఆవరణలో ఆయా గ్రామాల వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరం, దగ్గు, తుమ్ములు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ఉన్న రోగులతో కరచాలనం చేయొద్దని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీహెచ్ఎస్ శ్రీనివాస్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్‌ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

ఝరాసంగం, జనవరి 7 : తాను శిక్షణపై ఝరాసంగం మండలానికి రావడం జరిగిందని, నెల రోజుల పాటు ఇక్కడే పనిచేయడం జరుగుతుందని సంగారెడ్డి జిల్లా ట్రైనీ కలెక్టర్ మనోజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ట్రైని కలెక్టర్ మా ట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాలను సందర్శించి సమస్యలను తెలుసుకుంటానన్నారు. ఈ ప్రాంతం చాలా ప్రశాంతంగా ఉందని తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

మునిపల్లి, జనవరి 7 : వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని మునిపల్లి ఎస్సై రాజేశ్ నాయక్ తెలిపారు. మంగళవారం ముంబాయి జాతీయ రాహదారిపై గల డెక్కన్ టోల్‌ప్లాజా వద్ద వాహనదారులతో మాట్లాడుతూ పలు సూచన, సలహలు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా డెక్కన్ టోల్‌ప్లాజా వద్ద వాహనదారుకు అవగాహన కల్పించామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు రోడ్డు నిబంధనలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్ట వచ్చునన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

ఝరాసంగం, జనవరి 7 : ఝరాసంగం మండల పరిధిలోని కృష్ణాపూర్ గ్రామ శివారులో మంగళవారం మండల వ్యవసాయ అధికారి వెంకటేశం మొక్కజొన్న పంటను పరిశీలించారు. పంట దిగుబడిని పెంచుకోవాలని రైతులకు సూచనలు చేశారు. ఏఈవో సంపత్, రైతులు సంగమేశ్, వీరన్న, హనుమంత్, యాదమ్మ ఉన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలి

జిన్నారం/బొల్లారం, జనవరి 7 : జిన్నారం మండల కేంద్రంలో ఐదు రోజులుగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్నది. నిత్యవసరాలకు నీరు లేక గ్రామస్తులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. సమస్యను పట్టించుకోవడంలో గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోరు మోటర్ ఐదు రోజులుగా మరమ్మతులకు గురవగా పట్టించుకునే వారే లేరని మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోరు బావుల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి ఎద్దడి సమస్య నుంచి విముక్తి కల్పించాలని గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

కరణ్ మహారాజ్‌కు సత్కారం

నారాయణఖేడ్, జనవరి 7 : సిర్గాపూర్ మండలం అంతర్గాం గజేంద్రాశ్రమ పీఠాధిపతి కరణ్ గజేంద్ర భారతి మహారాజ్‌కు మహారాష్ట్రలోని ప్రసిద్ధ దెహూ ఆలయక మిటీ సభ్యులు సత్కరించారు. భక్త తుకారాం జన్మస్థలమైన దెహూ ఆలయంలో ప్రతియేటా నిర్వహించే సప్తాహ కార్యక్రమంలో కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ 30 ఏండ్లుగా పాల్గొంటూ గాథాపూజ నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో కరణ్ మహారాజ్‌తో పాటు నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన వందలాది మంది భక్తులు